# Star Health Conducts Mega Health Camps Across Telangana and AP

## తెలంగాణ, ఏపీలో స్టార్ హెల్త్ మెగా హెల్త్ క్యాంప్‌లు



హైదరాబాద్, జూలై 14 (ప్రజా జ్యోతి) : స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ తమ 20 ఏళ్ల సేవల సందర్భంగా ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో మెగా హెల్త్ క్యాంప్‌లు నిర్వహిస్తూ ప్రివెంటివ్ హెల్త్‌కేర్‌పై అవగాహన కల్పిస్తోందని స్టార్ హెల్త్ బిజినెస్ హెడ్ శ్రీనివాస్ కేబీబీ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, రాజమండ్రి, కాకినాడ, ఏలూరు, హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, ఖమ్మంలలో ఇప్పటివరకు 5 వేల మందికిపైగా లబ్ధి పొందినట్లు చెప్పారు. క్యాంప్‌లలో బీఎంఐ, డయాబెటిస్, హైపర్‌టెన్షన్, ఈసీజీ, లిపిడ్ ప్రొఫైల్, కంటి, దంత పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెడికవర్, మ్యాక్స్ విజన్, క్లోవ్ డెంటల్, యశోద, శ్రీకర, కిమ్స్, అర్చన హాస్పిటల్స్, ఆనంద ఇన్‌స్టిట్యూట్, మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం కొనసాగుతోందని తెలిపారు. అలాగే విశాఖపట్నం, కర్నూలు, ఖమ్మం, నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్‌లలో సీఎస్ఆర్ కింద 'ఆరోగ్య సేవ కేంద్ర'(ఏఎస్కె) క్లినిక్‌లు సేవలందిస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు ఉచిత 24/7 వర్చువల్ డాక్టర్ సేవలు 'స్టార్ హెల్త్ కస్టమర్ యాప్' ద్వారా కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు.